కథ

# 'టిహిలి'కి పెళ్ళి

మల్లిపురం జగదీష్

**కొండా కొండా కదిలొచ్చింది. తుడుము డప్పుల హోరులో, సన్నాయి పాటలతో తడిసి ముద్దైపోతోంది వూరు. వూరు వూరంతా కలిసి ఒకటై నడిచిన 'ధింసా' రాత్రికి రంగులద్దుతోంది. ప్రతి చెట్టూ చేతులూపుతూ పూలరాశుల్ని పోస్తోంది పుడమిపైన. వెన్నెల వెండిదారాల వస్త్రాల్ని సమర్పిస్తోంది... టిహిలి పెళ్ళికి.**
**కొండ దేవతలందరినీ తలచుకుంటూ రాగాలు తీస్తూ ఈ జంటను దీవించమని కానికు (పతి) వేస్తూ పెళ్ళికొడుకుని పందిరి కిందకి తెమ్మని చెప్పేడు ఎజ్జోడు. ఇంట్లో చూసారు. వీధిలో చూసారు. వూరు మొత్తం వెతికారు.**

ఇంతలో... 'పెళ్ళికొడుకు ధర్మ కనబడ్డం లేద'ని ఓ కుర్రాడు కేకేసాడు పరిగెత్తి వస్తూ...

అందరిలోను ఉత్కంఠ. టిహిలిని ఆట పట్టించడానికి ఎటో వెళ్ళి వుంటాడని అనుకున్నారంతా. గ్రామ 'దీసరి' ఆకాశంలో చుక్కల్ని చూస్తూ చేతివేళ్ళు లెక్కపెడుతూ కట్టిన చెట్టు ముహూర్తానికి ఇంక కొన్ని ఘడియలు మాత్రమే మిగిలి వుండడంతో అందరిలో ఏవో అనుమానాలు... ఎన్నో ప్రశ్నలు.

ధర్మ ఇంటి ముందు పచ్చని పెళ్ళి పందిరి. పందిరి కింద నులక మంచం. మంచం మీద కుంచం. కుంచంతో పాటు రోకలి, మోకు. ఇంటి ద్వారానికి ఎదురుగా అప్పుడే తవ్విన చిన్న కాలువ. పందిరి నిండా అడవిపూల పరిమళాలు. సాంప్రదాయ అడ్డుగుండారి చీరకట్టుతో కొత్త పెళ్ళికూతురు టిహిలి నీలి కళ్ళలో సన్నని నీటి పొర...

ఆ సాయంత్రందాకా పెళ్ళితంతులో పాల్గొన్న ధర్మ... ఇంటి ముందు తవ్విన కాలువపై తన వెనకే నిలబడి ఎజ్జోడి దీవెనలందుకున్న ధర్మ..., ఇద్దరి పాదాల మధ్య నుంచి గుగ్గిలం పొగలు కక్కుతున్న నిప్పుల్ని కాలువ దాటించినపుడు, ఇద్దరి పాదాల మధ్య నుంచి కోడిని బలిచ్చిన రక్తాన్ని కాలువలో పారినట్టు నీరు పోసినపుడు తను పడిపోకుండ తన నడుముపై చేయి వేస్తూ గిలిగింతలు పెట్టిన ధర్మ... ఎటు వెల్లేడు? నులక మంచం మీద కూర్చుని తిరగేసిన కుంచంపై తన కాళ్ళు సుతారంగా తొక్కిన ధర్మ..., చుట్టాలు, బంధువులు నుంచి అడవిపూలు, ఆకులు అక్షింతలుగా స్వీకరించిన ధర్మ..., రోకలి చుట్టూ చేతులు వేసి తన మెడలో పసుపుతాడు కట్టి తనను స్వీకరించే సమయానికి ఏమైపోయాడు?

"నానప్పుడే సెప్పేనా, అడు సదువుకున్నోడు, ఆడిని మనము నమ్మగలమా?" అన్నారెవరో.

"నోరు ముయ్యిరా. ఆడు అలాంటోడు కాడు. ఒకేల ఆడికి ఏటైనా అయుంటాదా??"


రకరకాల ప్రశ్నలు, అనుమానాలతో పందిరి కింద గాలి వేడెక్కింది. పరిమళాలు పంపిన గాలి స్తంభించింది. టిహిలి కళ్ళలో నీరు చెక్కిలిపై చుక్కా చుక్కా జారుతూ...

తను డిగ్రీ రెండవ సంవత్సరంలో ఉండగా తెలుగు మేడమ్ నుంచి కబురొచ్చింది. వెళ్తే... "ఈ అమ్మాయితో మాట్లాడి, మీ పరిశోధనకు ఉపయోగపడగలదేమో" అని అతన్ని పరిచయం చేసింది. 'థాంక్యు మేడమ్' అని చెపి ్ర "నా పేరు ధర్మ. కేంపస్ నుంచి

**శ్రీశ్రీ శతజయంతి సందర్భంగా నిమ్మగడ్డ ఫౌండేషన్ సౌజన్యంతో శ్రీ కె.ఆర్.కె. మెమోరియల్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నిర్వహించిన కథల పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన కథ ఇది.**

వస్తున్నాను. 'గిరిజన కళలు' మీద పరిశోధన చేస్తున్నా"నని పరిచయం చేసుకున్నాడు.

తన మౌనాన్ని గమనించి "మీరేమీ సందేహించకండి. సమాచారమివ్వండి చాలు" అంటూ కేంటీన్ వైపు నడిపించేడు. తన చిరునామ చెప్పేసరికి "ఐతే దగ్గరోల్లమే" అన్నాడు. తన వూరు నుంచి కొరాపుట్ కొండల వైపుండే ఒరిస్సా సరిహద్దు గ్రామం. 'సందుబడి' అని చెప్పేడు. తన పూర్వీకులు ఆంధ్రావారేనని, అమ్మ నాన్న



పోవడంతో అక్కడ బంధువులింట పెరగాల్సి వచ్చిందని చెప్పుకొచ్చాడు. ఒక పెద్ద మనిషి సాయంతో ఇంత చదువు చదవగలిగానని, అతని ప్రోద్బలంతోనే ఈ పరిశోధన చేస్తున్నట్లు చెప్పేడు.

"గిరిజనులమైన మనం యింత చదువుకుని మన భాష, మన సంస్కృతి, కట్టు బొట్టు మర్చిపోవడం అన్యాయం కదండీ" అన్నాడు టీ సిప్ చేస్తూ.


నిజమే కదా. 'ఔ'నన్నట్టు తల వూపింది తను.

అప్పటినుండి తరుచూ కాలేజీలో కలిసేవాడు. పండుగల గురించి, యిప్పటి గ్రామాల గురించి ఏదో ఒక అంశమ్మీద మాట్లాడేవాడు. ఆ మా సాన్నిహిత్యానికి మా రూమ్మేట్స్ కొందరు ఆట పట్టించేవారు. ఆ విషయంలో అతనెప్పుడూ హద్దులు దాటలేదు. హుందాగా వ్యవహారించేవాడు.

"టిహిలీ" పిలిచేడు ఒక రోజు.

ఆమె కళ్ళెత్తి చూసింది.

"మీది చాలా గమ్మత్తైన పేరండీ" అన్నాడు.



కళ్ళతోనే నవ్వింది టిహిలి.

"ఆ పేరున పిలుస్తుంటే ఒక అడవిపిట్ట ఏదో ఎగురుతున్నట్టు... అడవి పువ్వేదో గాలికి కదులుతున్నట్టు వుంటుంది" అని చెప్తుంటే టిహిలి సిగ్గుపడింది.

గాల్లో తేలియాడి వస్తోంది పాట. కొండలు దాటి, వాగులు దాటి, కొమ్మ కొమ్మనీ పలకరించీ మరీ సాగుతోంది పాట. అల్లుడు అత్తనుద్దేశించి పాడే పాటది. పెళ్లికి ముందు సంబంధం కలుపుకోవాలనుకునేవాడు ఆ పాట పాడుకుంటూ వస్తాడు.
దీసరికి తెలుసు అవి మంచి రోజులని. ఆకాశంకేసి చూసేడు. నడి నెత్తినున్నాడు సూరీడు. ప్రస్తుత ఘడియలు కూడా మంచివే. ఏ వూరివాళ్లో పిల్ల నడగడానికొస్తున్నారు.

ఆ సమ్మర్ హాలిడేస్‌లోనే...

వూరికి దూరంగా... కొండ మీద తను పని చేసుకుంటుండగా...

"నప్ప కంబేతె డక్లి కంబేతె ఆలిరోదువాత (అలిరొదూత కొండ మీద నార దుంపలు పండేయి)

సీటి రాచ్చము ఆకు రాచ్చము సొంగదొరూత"(చీటి రాసింది ఆకు మీద, వెదురు బొంగు మీద వస్తానని)

కొండవతల నుంచి కోందు పాట వినవచ్చింది. ఏ పురాతన ఆది మానవుడో గొంతు విప్పి తన ఆనందాన్ని ప్రకటించినట్టు... ఆ పాట పాతదే. గొంతే, ఎక్కడో విన్నట్టే వుంది. ఎక్కడా?

తల ఎత్తి చూస్తే... ధర్ము. కుద్దలి(బొరిగి) పట్టి కొండ తవ్వుతున్నాడు. అక్కడ... అతను ఎదురుగా కనపడేసరికి ఏ మూలో దాగిన ఆనందం బయట పడిపోయింది. అతనివైపు అప్రయత్నంగానే అడుగులు పడ్డాయి.

కొండ శిఖరం. ఎక్కడో దూరంగా వూరు. నీలాకాశం, పచ్చని చెట్లు, చెట్ల కొమ్మ మీద ఊసులాడు పక్షులు తప్ప ఎవరూ లేని ఏకాంతం.

"నన్ను పెంచగలవా?" టిహిలి అడిగింది.

"వచ్చి చూడు నీకే తెలుస్తుంది" చేతి కండల్ని చూపిస్తూ ధర్ము.

"ఇంత దూరమెందుకు వచ్చావు"

"నీ కోసమే ఈ కొండలన్నీ దాటి వచ్చేను"

"ఏమి తిండి పెట్టగలవు?"

"సోడెన్నులు పిండి చేసి అంబలి తినబెడతాను"

"ఇంకేటి సెయ్యగలవు?"

"సంతలోన ఎర్రజాకెట్టు కొని యిస్తాను, బస్సు ఎక్కించి సినిమా సూబెడతాను"

"ఇంకా?"

"నీకు ఉష్టమొస్తె మందు రాసి సేవ చేస్తాను"

"ఇంకా?"

"సల్లని ఆకాశం కింద గట్టి కౌగిలించుకుంటాను"

ఆమె సిగ్గుపడింది... కాగుపూలు నేల రాలినట్టు. అతను నవ్వేడు గాలితెరలు వీచినట్టు. గాలి వీస్తున్నంతసేపూ కాగుపూలు రాలుతూనే వున్నాయి.

***

"జెకేపూరుతి మల్లీపూలు జుద్దతిబాషణ (జేకే వూరు పిల్ల తలలో మల్లెపూలు ముడిచింది)

ఎంచి హచ్చె అమ్మపోద అమ్మగట్టేలి పానాన్న(ఇక్కడ మంచమేసి ఎటు వెళ్లిపోయిందత్తా?)"

గాల్లో తేలియాడి వస్తోంది పాట. కొండలు దాటి, వాగులు దాటి, కొమ్మ కొమ్మనీ పలకరించీ మరీ సాగుతోంది పాట. అల్లుడు అత్తనుద్దేశించి పాడే పాటది. పెళ్లికి ముందు సంబంధం కలుపుకోవాలనుకునేవాడు ఆ పాట పాడుకుంటూ వస్తాడు.

దీసరికి తెలుసు అవి మంచి రోజులని. ఆకాశంకేసి చూసేడు. నడి నెత్తినున్నాడు సూరీడు. ప్రస్తుత ఘడియలు కూడా మంచివే. ఏ వూరివాళ్లో పిల్ల నడగడానికొస్తున్నారు. పాట దగ్గరయ్యింది. ఎదురుగా ఆ యువకుడు. అతని వెంట కొందరు పెద్దలు. అంతా కొత్తవాళ్ళే. తిన్నగా తన యింటికే వచ్చేసరికి గతుక్కుమని లేచి డోకితో మంచి నీళ్ళిచ్చి మంచం వేసేడు.

"బాగున్నారా? ఎప్పుడు బయలెల్లేరు?" దూరాన్నిబట్టి వాళ్ళ వూరిని అంచనా వెయ్యసాగేడు దీసరి–

"సందుబడిల తెల్లారి బయిల్దేరినాము"

"అది సంగతి ఒరిస్సా కొండలు దాటి వున్న వూరది అందుకే కొత్త మనుషుల్లా వున్నారు'

గడపలో ద్వారం ముందు చీర, గాజులు వుంచేరు సారాని గ్లాసులో పోసేరు. దీసరికి అర్థమైపోయింది తన కూతురు 'టిహిలి'ని అడగడానికొచ్చేరని.

"పెల్లికొడుకెవరు?" అడిగేడు దీసరి.

ధర్మ నవ్వేడు. ద్వారం వెనుక నుంచి చూస్తున్న టిహిలి సిగ్గుపడి లోపలికి పరిగెత్త డం గమనించేడు దీసరి. ఆ రోజు కొండ మీద ధర్మ పాడిన పాటకి బదులుగా ప్రశ్న లడిగిన సంగతి తన చెవిన పడింది. మగాడి పాటకి ఆడది బదులిచ్చిందంటే మనసు పడినట్టే.

"ఏమోస పోలు?" యింటి పేరడిగేడు దీసరి.

"ఆరికోల బాబేనా మరేటి"

'ఆరికోలు తనకి వరసవుతారో లేదో, ఆ యింటి పేరు గలవాళ్ళు ఎంతమంది తన వాళ్ళని పెళ్ళిళ్ళు చేసుకున్నారో ఆలోచిస్తూ లెక్కగట్టేడు.

ఊర్లోని పెద్దమనుషులు ఒక్కొక్కరూ అక్క డికి చేరుతున్నారు. అతని ముఖం చూసి కూర్చుంటున్నారు. స్నేహితురాళ్ళు ఆట పట్టిస్తుంటే సిగ్గుల మొగ్గైంది టిహిలి. దీసరి తో పాటు ముసలోళ్లలో మెదులుతున్న ఒకే ఒక ప్రశ్న... 'ఎవరితను?' అని.


"నిజం చెప్పు నేనెవరో నీకు తెలీదా" ధర్మ అడిగేడు చాటుగా.

"నాకు తెలుసు. కానీ... నాన్నకి, పెద్దలకి తెలియాలగదా" అంది టిహిలి దిగులుతో. యిద్దరికీ తెలుసు అతని గురించి పూర్తిగా తెలియకపోవడంవల్లే ఆ రోజు చీర జాకిట్టు ముట్టుకోనివ్వలేదు నాన్న, వాళ్ళు తెచ్చిన సారాని కూడా ముట్టుకోలేదని.

టిహిలి తండ్రి ఆ వూరి దీసరి. అందరికీ మంచి చెడ్డలు చెప్పే అతడే పొరపాటు పడి తే... 'వూరేమైపోతుంది? వూరి కట్టుబాటు ఏమైపోతుంది?' వీటన్నిటికీ మించి ధర్మ మీది సందేహాలకి అసలు కారణం...

అంతకు నెల పదిహేను రోజుల క్రితం ధర్మ ఆ వూరి చుట్టరికానికొచ్చిన రోజు...?

వూరంతా వెన్నెల్లో డప్పుల సందడిలో నృత్యం చేస్తున్న వెన్నెల రాత్రి... సోమేసు అలియాస్ చంద్రన్న వూర్లోకి అడుగు పెట్టే డు. అతని వెనుక ఒక యువతి కూడా వుంది. డప్పుల హోరు చల్లారే సమయానికి ఆ వూరివాళ్ళకి స్పష్టమైపోయిందేమంటే 'యిద్దరూ లొంగిపోతున్నరని అప్పటికే పోలీసులు అన్ని ఏర్పాట్లూ చేసేరని. ఇద్దరూ ప్రేమించుకున్నారని దళంలో కలిసి పని చెయ్యడం కష్టమని, జన జీవన స్రవంతిలోకి



పెళ్ళి పందిరి మూగబోయినట్టు... అంతా నిశ్శబ్దం ఎవరి వూహాల్లో వాళ్లున్నారు. పరి పరి విధాలుగా మాట్లాడుకుంటున్నారు. "పెల్లంటె మైకు సెట్టుండాల. బేండు మేళ ముండాలిగాని యీడేట్రా పాతకాలం మనిసిలాగ'. ఒక యువకుడు అసహనాన్ని ప్రకటించేడు.

రావాలని నిర్ణయించుకున్నామని తెల్లవారే సరికి పేపర్లో ఫొటోలతో సహా బాక్స్ ఐట మ్స్‌గా ప్రచురితమయ్యింది వార్త.

మరుసటి రోజు వూరంతా పోలీసు పటా లాలతో నిండిపోయింది. ఎస్పీ సమక్షంలో యిద్దరూ దండలు మార్చుకున్నారు. ఎస్పీగారు వధూవరులిద్దరికీ కొత్త బట్టలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు "వీరిలాగే దళంలోని వారంతా జనంలోకి రావాలని" పిలుపు నిచ్చేరు.

ఆ సమయంలోనే చుట్టరికానికొచ్చిన ధర్మ పోలీసులతో మాట్లాడుతూ వుండగా చాలా మంది కళ్ళలో పడింది. ఆ రోజూ యిదే ప్రశ్న 'ఎవరితను?' ఇతను వూళ్లో అడుగు పెట్టినరోజే ఈ లొంగుబాటేమిటి? వెనువెంట నే పత్రికలు, పోలీసులు...? ఎవరి మనిషి తను? అందరిలోనూ గూడు కట్టుకుని వున్న సందేహాలు... భయాలు... అనుమానాలు అక్కడి గాల్లో తేలియాడేయి మౌనంగా.

పెళ్ళి పందిరి మూగబోయినట్టు... అంతా నిశ్శబ్దం ఎవరి వూహాల్లో వాళ్లున్నారు. పరి పరి విధాలుగా మాట్లాడుకుంటున్నారు. "పెల్లంటె మైకు సెట్టుండాల. బేండు మేళ ముండాలిగాని యీడేట్రా పాతకాలం మనిసి లాగ'. ఒక యువకుడు అసహనాన్ని ప్రక టించేడు.

'ఒకేల ఆలుగాని ఏటి సేసేరా?' ఉన్న ట్టుండి అన్నారెవరో. పందిరి కింద ఆ మాట తో నిశ్శబ్దం చెదిరింది ఒక్కసారిగా.

"ఛీ... ఏట్రా అలపోంటి మాటలు? ఆళకి యీడితోటి పనేట్రా?"ధర్మ తోటివాడన్నాడు.

"ఏటి సెప్పగలము? మనూరికి ఆడొక్కడే సదుంకున్నోడు. గడిగడికీ టౌనెల్లి వొస్తున్నో డాడె. ఆ అనుమానంతోటి ఆలేమైనా...?"

"లేనిపోని అనుమానాలెట్టకురా..." అని అన్నాడుగాని అతని మాటలో ఏదో భయం... ఏ మూలో నిజమని అనుమా నం...

టిహిలి గుండె వేగంగా కొట్టుకుంది. ఆమె కళ్ళలో సన్నటి నీటిపొర పందిరి కింద అను మానాలు, గత జ్ఞాపకాలు కలగలిపి...

అన్నమి వేసన్న గుది కియాతి (అత్తకి చెప్పి కొట్టించింది)

మామ్మ ఆ వేసన గుది కియాతి (మామకి చెప్పి కొట్టించింది)

వేహాము అమ్మ వేల్లి హోతపి హాజి (అత్తా చెప్పు నీ కూతురు బయటకు రానీ)

మన్నామి పూయు హినమి హా (పువ్వు యిచ్చి వెళ్ళిపోతాను)

కువి భాషలో పెళ్ళికొడుకు ధర్మ పాడు కుంటూ అడుగులు వేస్తున్నాడు. అతని వెనుక కొండ నడిచొస్తుంది. కొండ మీద పారే సెలయేరు నడిచొస్తుంది. ఆకులన్ని కదిలి అతని పాటకు శృతి కలుపుతున్నాయి.

మళ్ళీ మరో రోజు.

చీర జాకెట్టు గడప ద్వారం ముందుం చేరు. వాటి ముందు సారా గ్లాసులో పోసి నిలబెట్టేరు.

దీసరి కూతురు వైపు చూసేడు. ఆమె ముఖంలో దిగులు చూసేడు. తన అంగీ కారం కోసం ఎదురుచూస్తోంది. ఒప్పుకోకపో తే? ఏ అర్ధరాత్రో అపరాత్రో అతనితో...? అప్పుడు తనేం చెయ్యగలడు? కూతురు తనకిచ్చిన గౌరవం నిలబెట్టుకోవాలి. తల్లి లేని పిల్ల. తనకు నచ్చినవాడికిచ్చి పెళ్ళి చెయ్యడం తనకు మాత్రం ఆనందం కాదా. అందరూ తన నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు.

తల వూపేడు 'సరే' అన్నడు. సారా గ్లాసు ని చేతిలోకి తీసుకుని రెండు చుక్కల్ని గొంతులో పోసుకుని పెళ్ళికొడుకు తండ్రికి అందించేడు. టిహిలి కళ్ళలో వెన్నెల రాలింది. ఆమె నవ్వుకి వీధిచివర డప్పు మోగింది. అందరూ సారా తాగేరు. చీర గాజుల్ని అపురూపంగా చూసుకుంది టిహిలి. సన్నాయి పాటతో వీధులన్ని తడిసిపోయే యి. అడవి మీంచి సాగిన పరిమళం అక్కడ ఆగి ధర్మ గుండెల్ని తాకింది. ఊరంతా ఒక వరస కట్టి థింసా నృత్యమయ్యింది.

కూతురి పెళ్ళి ముహూర్తం నిర్ణయించేడు దీసరి.

ఆ సందడితో తిరుగు ప్రయాణంలో ధర్మ చెవిలో ఓ యువకుడొచ్చి రహస్యంగా ఏదో చెప్పేడు. ధర్మ ముఖంలో రంగులు మారేయి.

"ఇప్పుడా?" అడిగేడు ధర్మ.

"ఇప్పుడే. ఊరి బయట వున్నారు" చెప్పేడా యువకుడు.

"పద" అంటూ అటు కదిలేడు.

ఊరవతల దారికి పది అడుగుల దూరంలో చెట్టు క్రింద ఒక సెంట్రీ. అతన్ని దాటి లోపలికెళ్తే వెనుక బరువైన బేగులు, చేతిలో ఆయుధాల్తో రాళ్ళ మీద కూర్చుని కొంత మంది, నీడల్లా, అడవిలో ఎక్కడో తీతువు కూసింది. చందమామకి మబ్బుతునకొకటి అడ్డమొచ్చింది.

"నువ్వెళ్లొచ్చు" అని అనడంలో ధర్మ తిరిగొచ్చేడు.

దీసరి చెప్పిన ముహూర్తం రానే వచ్చింది.

పెళ్ళికొడుకు బృందం పెళ్ళికూతురింటికి చేరింది. తుడుము డప్పుల హోరులో సన్నాయి పాటలతో కొండలు మారుమ్రోగుతున్నాయి. ఎజ్జోడు కొండ దేవతలందరినీ స్మరిస్తూ పతి వేస్తున్నాడు. ఏ దయ్యమూ ఏ మరిడి, పీడా పట్టకుండా పిల్లని కాపాడమని వేడుకుంటున్నాడు. పిల్లా పాపల్తో సల్లగుండాలని దీవిస్తున్నాడు. పుట్టే పిల్లలు కొండ మీద పని పాటు చేసినట్టు ఉండాలని కోరుతున్నాడు.

కొత్త లుంగీ పంచెలో బియ్యం మూట కట్టి, కోడిపిల్లను దేవుడి దగ్గర చూపించి పెళ్ళికొడుక్కి అందించేడు. ఘడియలు లెక్క బెట్టి 'బయల్దేరండ"ని చెప్పేడు.

"ఈ పిల్ల మాతో ఆడింది పాడింది.
మాతో కలిసి మెలిసి పని చేసింది
యిప్పుడు నీతో నడిచొస్తూ వుంది.
కొమ్మకి పూసిన పువ్వు
నేల రాలిపోకూడదు
పిందవ్వాల...
కాయవ్వాల...
పండవ్వాల...
యిత్తనమై మొలకెత్తాల."

భాషలో పూరంతా ఒక పాటై టిహిలిని ధర్మకి జత కట్టి యిల్లు దాటించేరు. కొత్త చిగురు తొడిగిన కాగు చెట్టులా టిహిలి. అడవి అందాలన్ని ఆమె ముఖంలో కళ కళలాడుతూ. పువ్వుల గొడుగు ఆమెపై పట్టేరు. దానిపై చీర దేరాని పట్టేరు. పువ్వు లాంటి పిల్ల మీద ఏ పువ్వూ పడరాదని, చింత పువ్వు అసలే పడరాదని. దారి నిండా పాటల పరవళ్ళే.

"మీ పిల్ల మా యిల్లు దీపమౌతుంది
కష్టమైన సుఖమైన మాతో వుంటుంది.
ఈ పిల్ల మాకు దేవత
కళ్ళనీరు పెట్టనివ్వము".

పెళ్ళికొడుకు మేనమామ టిహిలిని భుజానికెత్తుకుని ముందుకు సాగుతున్నాడు. గెడ్డలు దాటినపుడు ఆమె కాళ్ళ పారాణి కరిగిపోకుండా జాగ్రత్తగా ఎత్తుకుని సరిహద్దులు దాటుతున్నారు. దారి పొడుగునా అడవిపూల పరిమళాలు నడక శ్రమను మరిపిస్తోంది. కొండలు దాటి, వాగులు దాటి మెట్టలు దాటి, వెన్నెల వాగుల్లోంచి సాగుతోంది పయనం.

పెళ్ళి బృందం పందిరికి చేరేసరికి వెన్నెల వెలుగుతోంది అడవి మీద. ఎజ్జోడు, దీసరి, జన్నోడు చేతుల మీదగా సగం పెళ్ళితంతు పూర్తయ్యింది కూడా. అంతలోనే ఈ వార్త హఠాత్తుగా.

ఎటు వెళ్లేడో? ఏమైయ్యేడో??

తననేమైనా మోసం చెయ్యాలనుకుంటున్నాడా?

వస్తాడు... ధర్మ తన కోసం తప్పక వస్తాడు. మిగతా పెళ్ళి తంతు పూర్తవుతుంది. ధర్మ తన వాడౌతాడు. ముహూర్త ఘడియలు దాటకముందే వస్తాడు.

పెళ్ళౌతుంది. తెల్లవారుతుంది. ఊరు దాటి పాటలు, డప్పుల హోరుతో గెడ్డకు దిగుతాం. పారే నీటిలో తన వెనుకే తన నడుమ్మీద చెయ్యి వేసి నిలబడతాడు. యిద్దరి పాదాల మధ్యలోంచే ఎజ్జోడు కానికు పోసి తన యింటి నుంచి తెచ్చిన కోడిని కోస్తారు. ఎర్రని నీళ్ళు తమ పాదాల మధ్యలోంచే పారుతుంది. ఎజ్జోడు యిద్దరినీ దీవిస్తూ గెడ్డనీరు పోస్తాడు. ధర్మ తనపై నీళ్ళు పోస్తాడు. తనూ పోస్తుంది. తడిసిన పసుపు బట్టల్లో అతని స్పర్శతో ముద్దైపోవాలి. అప్పటికే తన తరపువాళ్ళు, అతని తరపువాళ్ళు గెడ్డనీటిని ఒకరిపై ఒకరు నీళ్ళు చల్లుకుని గెడ్డంతా రంగుల వరదౌతుంది. తడి బట్టల్లో వూరు చేరతాం. ఒక పచ్చని చెట్టు క్రింద పెళ్ళికొడుకు అక్కజెల్లెల్లకి బావ మరుదులకి తను పసుపునీళ్ళతో స్నానం చేయిస్తుంది.



పెళ్ళికొడుకు బృందం పెళ్ళికూతురింటికి చేరింది. తుడుము డప్పుల హోరులో సన్నాయి పాటలతో కొండలు మారుమ్రోగుతున్నాయి. ఎజ్జోడు కొండ దేవతలందరినీ స్మరిస్తూ పతి వేస్తున్నాడు. ఏ దయ్యమూ ఏ మరిడి, పీడా పట్టకుండా పిల్లని కాపాడమని వేడుకుంటున్నాడు. పిల్లా పాపల్తో సల్లగుండాలని దీవిస్తున్నాడు.

ఆ తరువాత...

తమ పెద్దలు కానుకలిచ్చి పుచ్చుకోడాలు మాట్లాడుకుంటారు. తనని చక్కగా చూసుకుంటానని ధర్మ మాటిస్తాడు. మాట తప్పితే తప్పు(జరిమానా) కడతాననీ ఒప్పుకుంటాడు.

ఉన్నట్టుండి పందిరిలో కలకలం

ఒక కుర్రాడు పందిరి కిందకి పరిగెత్తుకొచ్చేడు. ఆయాసంతో రొప్పుతున్నాడు. "ఏటైందిరా?" అంటూ అతని చుట్టూ చేరేరు జనం.

"అల్లక్కడా... గెడ్డప్రక్కన... ధర్మ పడిపోయున్నాడు" అని చెప్పేడు.

అందరిలో ఆందోళన. 'ఏమైంది? అక్కడెందుకున్నాడు?'

"ఎక్కడా... ఏదీ..." అంటూ తొందర చేసేరు.

అతడు దారి చూపించేడు. అతడి వెనుక పరుగులు తీసేరు. దివిటీలు, టార్చిలైట్లతో...

గెడ్డ ప్రక్కన...అడవిలోయలో... గాయాలతో రక్తమోడుతూ పెళ్ళిబట్టల్తో స్పృహ లేకుండా పడి వున్నాడు ధర్మ. అతన్ని బయటికి తీసి సపర్యలు చేసేరు. గెడ్డనీళ్ళతో ముఖం తుడిచేరు.

చిన్న కదలిక... కళ్ళు తెరిచేడు.

చుట్టూ తనవాళ్ళు. వాళ్ళ మీద దట్టమైన చెట్లు. చెట్ల మీంచి అనంత ఆకాశం. ఆకాశంలో మిణుకుమంటూ చుక్కలు.

"ముహూర్తముందా? దాటిపోయిందా?" అడిగేడు ధర్మ చూపులు చుక్కల మీద నిలుపుతూ.

"వుంతాదిలేరా? నువ్విక్కడెలగ పడ్డావురా కొడకా? ఏటైందిరా కొడకా?" గద్గద స్వరంతో అంటున్నారు ధర్మ తండ్రి.

"టిహిలేది?" అడిగేడు.

పరుగు పరుగున వచ్చిన టిహిలికి దారిచ్చేరంతా.

చేతిలో కొన ప్రాణంతో వున్న కుందేలు పిల్లని టిహిలి ముఖం ముందు పెట్టేడు.

'మరి పెల్లిముందు ఒంటరిగా వేటకెల్లాల గదా?'

'ఓరి... ఎంత పని చేసేవురా, మేము గాబరా పడిపోనాం. అయినా యీ రోజుల్లో ఎవలు చేస్తున్నారా వేట? ఆ యాచారం ఎప్పుడో వొదిలీసేర్రా మనోలు'.

'ఆచారమంటె ఆచారమే' అన్నాడు ధర్మ.

"సరే, సుక్క తిరిగిపోతుంది. ఘడియలు దాటకముందు, యిదా కట్టు" అని పసుపు తాడు అందించేడు.

డప్పు మీద సిరత పడింది. తుడుము జత కలిసింది. కిన్నెర పాట, ధింసా ఆటతో కొండలు హోరెత్తేయి. అడవి ఆనంద నాట్యం చేసింది. ●